ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదువుచున్నారా?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి!!
విడువకుండా ప్రతివారము చదవండి.

Regd No. M. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 48 సంచిక 264

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

గురువారం 28-12-1961 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

లలిత కోకిల
అగరువత్తులు
వాడండి
ఎల్లప్పుడు వాడుటకు అనువైనవి పరిమళించునవి
ఎన్.కె. సుబ్బయ్యచెట్టి & సన్స్,
బెంగుళూరు-2.

కేంద్రంలో, రాష్ట్రాలలో మంత్రులకు సలహాలిచ్చే స్థాయిసంఘాలు

శాసనసభ్యులను ప్రవీణులుగా చేసేమార్గం: అనంతశయనం సూచన

ఎన్నికలలో సభాపతికి పోటీ పెట్టకుండా నూతన సంప్రదాయం నెలకొల్పాలని సలహా

లక్నోలో శాసనసభాపతులసభలో అధ్యక్షోపన్యాసం

లక్నో, డిసెంబరు 27:

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ, మంత్రులకు సలహాలిచ్చేందుకు శాసనసభ్యులతో, స్థాయీసంఘాలను నెలకొల్పి, పూర్వం బ్రిటిష్‌వారి హయాంలో ఉన్న సంప్రదాయాన్ని పునరుద్ధరించాలనీ, సభాపతిగా ఉన్న వ్యక్తికి, ఎన్నికలలో పోటీపెట్టరాదనే ఆచారాన్ని ఏర్పాటుచేసుకోవాలని సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు, నేడు సూచించారు.

మతం ప్రాతిపదికగా ఏ పార్టీ ఎన్నికలలో పోటీచేయరాదనికూడా ఆయన హెచ్చరించారు.

"భారతీయ సమైక్యత పెంపొందించడానికి, ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నాటుకు పోవడానికి, శ్రీ అనంతశయనం అయ్యంగారు పెక్కు సూచనలు, సలహాలు ఇచ్చారు.

శాసనసభల అధ్యక్షుల వార్షిక సమావేశానికి అధ్యక్షతవహిస్తూ శ్రీ అయ్యంగారు ఇంకా ఇలా ప్రసంగించారు.

"పలు మత ప్రాతిపదికపై ఏ రాజకీయ పార్టీకూడా ఎన్నికలలో పోటీ చేయరాదన్న సూత్రాన్ని అందరూ ఆమోదించాలి. దేశం సాంఘిక, ఆర్థిక, విద్య, శాస్త్రీయ రంగాలలో తీవ్రమైన చురుకుతనాన్ని కలిగించడానికి నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టడమే వారి లక్ష్యం కావాలి."

"ఇది రుచి సమాజంలో కనుక శాసనసభాపతి స్థానానికి ఎవరూ పోటీ పెట్టరాదన్న సంప్రదాయం నెలకొల్పడం మంచిది. అట్టిది ప్రజాస్వామ్యాన్ని బలపరచగలదు. అంతవరకు సభాపతులు పార్టీ టికెట్ పై ఆధారపడి పోటీచేయడం అవసరమవుతుంది. లోక్‌సభకు సంబంధించినంతవరకు గతి ఎన్నికలలో సుసంఘటితమైన ఏ పార్టీకూడా వారిపై పోటీ పెట్టలేదు."

"కేంద్ర రాష్ట్ర, శాసనసభలలో మంత్రులకు సలహాలిచ్చేందుకు స్థాయీ సంఘాలు ఏర్పాటుచేయాలి."

"పూర్వం బ్రిటిష్ హయాంలో శాసనసభలలో ప్రవేశించినవారు మంచి పలుకుబడి, ప్రతిష్ఠ, సంపాదించుకున్న ప్రముఖులు కాని ప్రధమ, ద్వితీయ, పార్లమెంటులకు ఎన్నికైనవారిలో కొద్దిమంది మినహా, తక్కినవారంతా క్రొత్తవారు. ప్రతిభ లేకపోలేదు వారికి కాని, ఎన్నికయ్యాక పార్లమెంటులో కాస్త పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోవాలి. బహుకొద్దిమందే అవకాశాలను వినియోగించుకుని కొన్ని కొన్ని విషయాలలో ప్రత్యేకతను సంపాదించారు. వీరిని నిపుణులుగా పరిగణించవచ్చు."

"ఇట్టి అనుభవం కలగాలంటే వారిని స్థాయీ సలహాసంఘాలకు ఎన్నిక చేయాలి. ఇట్టి సంఘాలు బ్రిటిష్ హయాంలోనే వుండేవి-రక్షణ, విదేశ వ్యవహారాల విషయంలో మినహా. వీటిని పునరుద్ధరించడం మంచిది. ఇవి మంత్రుల సలహాలను ధిక్కరించివారిని శాసనసభలకు బాధ్యులు చేయకుండా, మించిన అధికారాలతో వ్యవహరించ గలవన్న ఆరోపణలకు ఆధారంలేదు."

"గత రెండు సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా జరిగాయి. గత 15 ఏండ్లుగా మన ప్రజాస్వామ్యయంత్రాంగం సంతృప్తికరంగానే వ్యవహరించింది. అయినా ప్రజలలో ఇంకా ఇది బలంగా పాతుకుపోవాలి. ఒక్కరోజులోనిర్ణయించేది కాదు దీర్ఘకాలం శ్రమ అవసరం."

"మనలో ఇంకా గ్రామీణ, కుల, మత, దురభిమానకక్షులున్నాయి. వీటిని నిర్దాక్షిణ్యంగా పెకలించివేయాలి (ప్రతిభాగానిలోనూ జాతీయ దృక్పథం పెంపొందాలి. దీనికి కుల, మత, భాషా హద్దులు అంటూ లేవు. జాతీయ సమైక్యత విషయంలో శాసనసభల బాధ్యత ఎంతయినా వున్నది. కులమత ప్రాతిపదికపై ఎన్నికలకు నిలబడరాదని శాసనంచేయడం కొంచెం కష్టమే గానీ, అయినా ప్రజలే ఆ సత్సంప్రదాయాన్ని కొనసాగించాలి. ఎన్నికైన శాసనసభ్యులు ఆ పద్ధతిని అందరికీ నేర్పడమే మనస్తత్వం అలవర్చుకోవాలి. అంతిమాత్రాన ఆయన తన నియోజకవర్గాన్ని, అదేటి ప్రజలను అలక్ష్యం చేయమని చెప్పడం ప్రాంతీయాభిమానం, విశ్వాసం అనేవి దేశభక్తి, దేశసేవ, అనే విశాలలక్ష్యానికి లొంగివుండటం ముఖ్యం. అప్పుడే అతనికి పేరు ప్రఖ్యాతులూ స్థాయిపైగా ఆయన నియోజకవర్గానికి మరింత మేలు జరుగుతుంది."

"శాసనసభల అధ్యక్షులు శాసనసభ్యులతో స్థాయీ సలహా సంఘాలను ఏర్పరచి జాతీయ సమైక్యతకు దోహదం చేయవచ్చు."

"ప్రణాళికా రచనవంటి కూడా స్థాయీ సంఘాలు అవసరం. అవి ప్రణాళిక ప్రగతిని తరచు పరిశీలించి, శాసన సభలకు నివేదిస్తూ వుంటాయి."

"రెండో పార్టీ మెజారిటీ అన్న సూత్రాన్ని పట్టుకుని బేలాడటం భావ్యంకాదు. ఏ విషయంపై నయినా అధిక మెజారిటీతో నిర్ణయాలు చేయడం మంచిది. ముఖ్యంగా వివాదాస్పదమైన సంస్కరణలు వచ్చినపుడు ఇది జరిగించాలి."

"మెజారిటీ పార్లమెంటులు, (పతిపక్షాలు (ప్రత్యేక చర్యలు సాగించకుండా చూడాలంటే వారి ఇబ్బందులు గురించి శాసనసభలలో తగువర్చలు జరుగనివ్వాలి. ఆనేకబోట్ల చూశాను. (ప్రభుత్వాన్ని పడగొట్టలేని (ప్రతిపక్షాలు (ప్రత్యేక చర్యలకు దిగుతున్నాయి."

"మెజారిటీ పాలనవల్ల అన్నిరకాల వారికీ సంతృప్తి కలగదు. (ప్రతిపక్షాల వారు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచేందుకు తగిన అవకాశాలు కల్పించాలి. సౌధ్యమైనంతవరకు వారి సూచనలను ఆమోదించడానికి (ప్రభుత్వంవారు ప్రయత్నించాలి. ఆ సూచనలు అసాధ్యాలు, ఆచరణకు పనికిరానివి అయితేతప్ప వాటిని త్రోసివేయకూడదు. రాజ్యాంగంలోకాని, పార్టీల (ప్రణాళికలలోకాని (ప్రజాప్రతినిధులను ఉపసంహరించుకోవేందుకు (ప్రజలకు తగిన అవకాశం కల్పించకపోతే, అటువంటి కట్టుబాటును ఏర్పాటు చేసుకోవడం అవసరమా అన్నది పరిశీలించవలసి వుంటుంది."

భారతి పార్లమెంటులో జరిగిన కొన్ని కార్యక్రమ విశేషాలను సభాపతి శాసనసభ్యులకు వివరించారు. వరకట్న నిషేధపుబిల్లు చర్చ సందర్భంలో పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో అనుసరించిన విధానాన్ని తెలియజేశారు.

'బ్లిట్జ్' సంపాదకుని లోక్‌సభకు పిలిపించి మందలించిన ఉదంతాన్ని వివరిస్తూ, పార్లమెంటుకుగల అత్యధిక గౌరవస్థానాన్ని ఈ సంఘటన (ప్రతివారికీ తెలియచెప్పిందని, కాని అటువంటిది జరగడం చాలా శోచనీయమయిన విషయంగా తాను భావిస్తున్నానని ముఖ్యంగా పత్రికలు జాగరూకతతో సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూనే, (ప్రభుత్వాన్ని దిగజార్చి ఇటువంటి సంఘటనకు దోహతీయడం విచారకరమని శ్రీ అయ్యంగార్ తెలియజేశారు.

లోక్‌సభ బడ్జెట్ సమావేశ సందర్భంలో కొందరు అధికారులు తమ ఇబ్బందులను ఏకరువుపెడతామని కోరినప్పుడు, తామందుకు అంగీకరించలేదని, పార్లమెంటరీ (ప్రజాస్వామ్యంలో ఉద్యోగులు రాజకీయాలకు దూరంగా వుండటం ఎంతో అవసరమని చెప్పారు.

వచ్చే ఏడాదినుంచి శాసనసభాధ్యక్షుల మహాసభ రెండేళ్లకొకసారి జరుగుతుందని శ్రీ అయ్యంగారి తెలియజేశారు.

మంచు దట్టంగా క్రమ్ముకున్నందున శ్రీ అయ్యంగారు (ప్రయాణం చేసిన రైలు లక్నోకు మూడుగంటలు ఆలస్యముగా వచ్చింది. శ్రీ అయ్యంగారు సమావేశానికి ఒక గంట ఆలస్యంగా వచ్చారు.

ఈలోగా శ్రీ అయ్యంగారు (ప్రసంగపాఠాన్ని సమావేశానికి అధ్యక్షతవహించిన సర్దారీ హుకుంసింగ్ చదివారు.



దేశంలోని వివిధప్రాంతాలను సందర్శించి ఢిల్లీకి తిరిగివచ్చిన సోవియట్ అన్యాక్షుడు (బెజ్నేవ్ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌ను సందర్శించిన చిత్రం.

కటాంగా సేనలకు భారీ ఫిరంగులు

ప్రయోగ నిపుణులతో సహా రొడీషియానుంచి సరఫరా

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 19:

ఉత్తర రొడీషియానుండి కటాంగా దళాలకు భారీ శతఘ్నులు ఇటీవల సరఫరా అయినాయనీ, ఈ శతఘ్నులు (ప్రయోగించటానికిగాను నిపుణులైన 30 మంది రొడీషియానులుకూడ శతఘ్నులవెంటవచ్చారనీ ఐక్యరాజ్యసమితి (ప్రతినిధి ఒకరు నేడు ఒక అధికార (ప్రకటన చేశారు.

ఇటీవల కాంగోలో జరిగిన పోరాటంలో కటాంగా రొడీషియానుండి తెచ్చుకున్న శతఘ్నులనూ కూలిసైనికులనూ వినియోగించిందని ఐక్యరాజ్యసమితి (ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఒకచోటినుండి ఒకచోటికి కదిలించదగిన ఈ శతఘ్నులతో పాటు శతఘ్నులు కొట్టటంలో నిపుణులైన 30 మంది రొడీషియనులు కూడ కటాంగాలో (ప్రవేశించారనీ, వీరు కిఫుషీవద్ద సరిహద్దులు దాటి వచ్చారనీ అయన అన్నారు.

గత శనివారంనాడు ఐరోపియన్ కూలిసైనికులు జీపులలో రొడీషియానుండి కటాంగాలో (ప్రవేశించినటు ఇంతకుముందుసమితి (ప్రకటించి ఉంది. ఈ విషయం ఇక్కడ బ్రిటిష్ (ప్రతినిధి శ్రీ డీన్ దృష్టికి తీసుకొని రావటం అయన ఈవార్త లండన్‌కు పంపించటం జరిగాయి.

సమితి అధీనానవున్న ఎలిజబెత్ విల్లీ విమానాశ్రయంపై బాంబులు వేసిన విమానము రొడీషియాలోని సాల్స్‌బరీలో విమానాశ్రయాన్ని సాధనం చేసుకుని ఉన్నదని సమితి నేడు (ప్రకటించింది. ఈ విమాన చోదకులు కూడ రొడీషియనులే నని తెలుస్తున్నది.

ఎలిజబెత్‌విల్లీలో కటాంగీయులు కాని వారు భూలీ చేసిపోయిన గృహాలను కొందరు దోచుకుంటున్నారనీ, అక్కడి సమితిసేన వారి నగ్నల నిరీక్షణలో నిమగ్నమై ఉండనీ సమితి వేరొక (ప్రకటన చేసింది. ఈ సందర్భంగా 60 మందిని అరెస్టు చేశారనీ, అక్కడ శాంతిభద్రతలు స్థాపించటంలో సమితి సేనలు స్థానిక పోలీసులకు సహాయపడుతున్నాయనీ సమితి (ప్రకటించింది. ఐతే కటాంగా నేడు ఒక (ప్రకటనచేస్తూ పూర్తిగా విభిన్నమైన ఆరోపణలు చేసింది.

సమితిలోని ఇథియోపియన్ సేనలు బలుబా తెగలవారితో కలసి ఎలిజబెత్ విల్లీలోని గృహాలను దోచుకుంటున్నారనీ, కటాంగా పోలీసుల విధి నిర్వహణలో అడ్డుపడి అనేక పోలీసులను అరెస్టుచేస్తున్నారనీ, ఎలిజబెత్ విల్లీలో బలుబాలకొరకు సమితి రెండవ కాంటీక శిబిరాన్ని స్థాపించి తద్వారా మరొక విగ్రహంసకుల స్థావరాన్ని స్థాపించిందనీ ఈ (ప్రకటనలో కటాంగా ఆరోపించింది.

ఇక రొడీషియా (ప్రధాని శ్రీ రాయ్ వెలన్‌స్కీ నిన్న ఒక (ప్రకటనచేస్తూ రొడీషియానుండి కటాంగాకు సేనలు, తదితర యుద్ధపరికరాలుగల జీపులేవీ వెళ్ళలేదని అన్నారు.

అయితే ఉత్తర రొడీషియా (ఆఫ్రికా జాతీయ) సంయుక్త స్వతంత్రపక్షం నేటిరాత్రి ఉత్తర రొడీషియా గవర్నరు కిపంపిన ఒక తంతిలో రొడీషియానుండి 40 జీపులు కటాంగాలో (ప్రవేశించినవార్త నిజమేనని ధృవపరచాయి.

కటాంగా పరిహద్దుల వద్ద ఫెడరల్ (ప్రభుత్వానికి చెందిన జెట్ విమానాలు విహరిస్తున్నాయని కూడ ఈ తంతి వెల్లడించింది. ఈ చేతల ఎడల సంయుక్త స్వతంత్రపక్షం తన నిరసన తెలియచేసింది.

ఇదిలా ఉండగా ఐక్యరాజ్య సమితి పరం కావించబడిన (ప్రథమ కాంగోలీ దళంలోని 900 మందిలోనూ మొదటి బృందం నేడు లియోపాల్డ్‌విల్లీనుండి సమితి విమానంలో కామినాకు బయలుదేరింది. ఈ కాంగోలీ దళానికి మిగిలిన సమితిసేనలకు గల పదుపాగూలనీ లభిస్తాయి. అక్కడి భారత స్వీడిష్, నార్వీజియన్ దళాలతో కలిసి ఈ సేనలు కామినా పరిరక్షణ బాధ్యతను వహిస్తాయి,

రేపు మరో 90 మంది కాంగోలీ సైనికులు కామినాకు బయలుదేరనున్నారు. ఇంతవరకూ కామినా స్థావరానికి సమీపానగల తామిన విల్లీలోని బాలుబా ముఖ్యుడు శ్రీ పాంచేను సమర్థిస్తున్నాడు. ఇప్పుడాయన కేంద్ర (ప్రభుత్వాన్ని అమోదించాడు. కాంగో సైనికులు కామినా విల్లాలో శాంతి భద్రతలు పాటించి తిరిగి రావలసిందిగా ఆదేశించాడు.

శ్రీ గిజంగా గత ఆరువారాలుగా స్టాన్లీవిల్లీలోని తన బలాలను కటాంగాలోకి పడిపిస్తున్నారు. శ్రీ గిజంగా దళాల పరికిట్టేందుకే కాంగోలీ దళాలను సమితి అన్యార్థాన కటాంగాలో విలుపుతున్నారని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ పరిస్థితిలో కాంగో కాంగో దళాలమధ్య ఘర్షణలు జరుగుతున్నట్టుని కొంద గమనిస్తున్నారు.

కటాంగా విషయంగా శ్రీ జంగా టీయోపాల్డ్‌విల్లీకి తిరిగి రారని పరిశీలకులు భావిస్తున్నారు. అయిన ఇంకా కమ్యూనిస్టు అనుకూలుడేనని పాశ్చాత్యరాజ్యాలు కొన్ని భావిస్తున్నాయి.

రాజ్యాంగరీత్యా కటాంగా భవిష్యత్తును చర్చించే సమావేశానికి పోంబే అనుచరులను లియంపాల్డ్‌విల్లీకి తీసుకొని వచ్చేందుకు సమితి విమానాలు సిద్ధంగా ఉన్నాయి. స్వతంత్రరాష్ట్రాల సమాఖ్యకు కాంగో కేంద్రప్రభుత్వ ఏనాటికీ అంగీకరించదనీ, అమెరికా లేక భారతీయ పద్ధతిలోని సమాఖ్యనే కాంగావాంఛిస్తున్నదనీ కాంగో విదేశాంగమంత్రి శ్రీ జస్టిన్ బొంబాళీ నేడు అన్నారు.

పరస్పరం దిగివచ్చే పక్షంలో కేంద్రప్రభుత్వంతో సంప్రతింపులకు సిద్ధమే కటాంగా విదేశాంగమంత్రి శ్రీ ఎవరెస్టీ కింబా నేడు పారిస్‌లో అన్నారు.

పాల శీతల కేంద్రాలకు భవన నిర్మాణం

హనుమాన్ జంక్షన్ వీరంకి లాకులలో మంత్రి సంజీవయ్య శంకుస్థాపన

విజయవాడ, డిసెంబరు 27:

కృష్ణాజిల్లాలో వీరంకి లాకు, హనుమాన్ జంక్షన్‌లవద్ద పాలు నిల్వచేసేందుకుఏర్పాటుచేస్తున్న రెండు చలవ కేంద్రాలకూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు శంకుస్థాపనలు కావించారు.

విజయవాడ హైదరాబాదు సమగ్ర పాలసంఘం పాలశీతల 1964 నాటికి పూర్తికావలదని హనుమాన్ జంక్షన్ పాలశీతల కేంద్ర భవనం శంకుస్థాపన సభను అధ్యక్షతవహిస్తూ పశుసంరక్షణ శాఖామాత్యులు ఎం. నరసింగరావుగారు (ప్రకటించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శంకుస్థాపన చేస్తూ మనదేశంలో పశుసంపద విపరీతంగావున్నా, పాల ఉత్పత్తిలో వెనుకబడి ఉండటం విచారకరమని, పశుపోషణకు (ప్రాధాన్యం ఇవ్వవలసిందని రైతులకు విజ్ఞప్తి చేశారు. భవనాలకు 4 లక్షలరూపాయలు అవుతుంది. పాలసరఫరా (ప్రత్యేక కార్యకారి శ్రీ సంజీవరెడ్డికి స్వాగతం చెప్పారు. పాలకమిషనర్ శ్రీ (ప్రభాకరరావు మాట్లాడుతూ ఇక్కడనుండి విజయవాడ గుంటూరు హైదరాబాదుకు పాలుపంపుతామని విశాఖపట్నానికి కూడాపంపే ఆలోచన ఉందన్నారు.

శ్రీ నరసింహారావు ఇలా అన్నారు. రైతులు లాభం పొందుతారు. రైతు వద్ద తీసుకున్న పాలకు, విలువను (ప్రత్యేకంగా వారికే చెల్లిస్తారు. మధ్యవర్తులకు స్థానంలేదు. సంజీవయ్య ఇలా అన్నారు: ఈ (ప్రాజెక్టు సఫలం కావడం పశుపోషణపై ఆధారపడి ఉంది. పుంగనూరు ఆవులు పాలను విశేషంగా ఇస్తాయని విన్నాను. వీటిని ఎక్కువగా పెంచాలని కోరుతున్నాను. (ప్రజలు ముందుకువచ్చి సహకరించే ఎలాంటి పథకాలైనా (ప్రభుత్వం అమలు చేస్తోంది. వీనిని వినియోగించుకోమని కోరుతున్నాను.

తరువాత అబ్బనపేడు పంచాయతీ (పెసిడెంటు గగుపాటి పోతిరాజు, బాపనపాడు పంచాయతీ పాలశీతల కేంద్ర ఆహారసంఘంవారు మంత్రులకు స్వాగతము ఇచ్చారు. అసిస్టెంటు ఇంజనీరు కె. వి. రమణమూర్తి వందనసమర్పణచేశారు.

వ్యవసాయ రంగంలో నిరర్థక పరిశోధన

50 ఏళ్లుగా కృషిచేస్తున్నా ఇంకా వెనుకబడేఉన్నామని పాటిల్ నిస్పృహ

న్యూఢిల్లీ, డిసెంబరు 26:

"ఒక అర్ధశతాబ్దంపాటు వివిధ రకాల పరిశోధన జరిగినతరువాత గూడా వ్యావసాయకంగా మన మిప్పటికీ యింకా వెనుకబడిన దేశంగానే ఉన్నాము" అని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ తెలియజేశారు.

ఈ పరిస్థితికి కారణాలేమైనప్పటికీ కనీసం క్షీరతివరకైనా సంజాయిషీ కోరవలసిఉన్నదని భారతి వ్యవసాయ పరిశోధనాకేంద్రం తాలూకు పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణసంస్థ తొలి పట్టప్రదానోత్సవంలో (ప్రసంగిస్తూ కేంద్ర మంత్రి తెలియజేశారు.

గత పదిసంవత్సరాలలోను వ్యవసాయ పరిశోధన, విద్య, విస్తరణ రంగంలో హెచ్చుపరిక్రమ జరుగుతున్నప్పటికీ ఆయా కార్యక్రమాలలో కనిపిస్తున్న లోటుపాట్లనుచూస్తే కొంత నైరాశ్యభావం కలుగుతున్నదని ఆయన చెప్పారు.

ఈ శిక్షణకేంద్రాన్ని 1958 లో విశ్వవిద్యాలయంగా రూపొందించారు. వివిధశాఖల్లోను ఉత్తీర్ణులైన మొత్తం 428 మంది అభ్యర్థులకు పిహెచ్.డి., యం. యస్. సి. డిగ్రీలు, వృక్షశాస్త్రము వ్యావసాయక రసాయనికశాస్త్రము మొదలయిన విభాగాల్లో డిప్లొమాలు బహూకరించబడ్డాయి.

"ఆహారవిషయంలో స్వయంసమృద్ధి సాధించాలనే లక్ష్యం కొంతవరకు నెరవేరింది. అందులో సందేహంలేదు. కాని యీ అభివృద్ధి హెచ్చుగానే ఉన్నప్పటికీ అంతి ఉత్తమమైనదిగా ఉండటం లేదు. మనము కేవలం ఒక శాస్త్రీయ దృక్పథాన్ని రూపొందించుకొని ఆయా సమస్యల పరిష్కారానికి నిర్దుష్టమైన ఒక పాలకవిధానాన్ని సంతరించుకొనవలిగి ఉన్నటయితే ఆహారభాగ్యాలను పండిస్తున్న విస్తీర్ణంలో సగంభూమిని సాంతం ఉపయోగించటం ద్వారా మన అవసరాలకు కావలసిన ధాన్యాన్ని ఉత్పత్తి చేసుకోగలిగి ఉండేవారము. మిగతా భూమిని వాణిజ్య పంటలకు మరలి చేయటానికి వీలుండేది. ఇటూ చేసేబరులు మనము అభివృద్ధి పథంలో కాలు పెట్టకముందూ, మనఉత్పత్తిలో అనేక ఎగుడు దిగుళ్ళను ఎదుర్కొంటూ మన జనాభాకు తగినంత మంచి ఆహారాన్నీ, ఆర్థికాన్నీ, యివ్వలేకుండా ఉన్నాము." అని శ్రీ పాటిల్ చెప్పారు.

మంచి విత్తనాల ఉత్పత్తి వృద్ధి, పంటిణీ, (ప్రచార సమస్యను శాస్త్రీయ దృక్పథంలో యింకా పరిష్కరించవలసి ఉన్నదన్నారు.

'యంత్రాలను ఎంతవరకు ఉపయోగించాలి' అనే సమస్యనుగురించి మన మప్పటికీ యింకా ఒక నిర్ణయానికి రాలేకపోయామని అన్నారు.

"మనూరి అభ్యర్థులా? అందరూ ఘటికులే. సుగుణ మేమిటంటే ఎవడో ఒక్కడే ఎలక్షనుతాడు."

విశాఖలో పిల్లల అపహరణ పుకారు

రాళ్లదెబ్బలతో ఒకదారుణహత్య

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబరు 27:

విశాఖపట్నంలోను, పరిసర గ్రామాల్లోను పిల్లలను ఎత్తుకపోతున్నారనే పుకార్లతో అవసరంగా భయభ్రాంతులైన (ప్రజలు గత ఆదివారం ఒక మనిషిని రాళ్ళతోకొట్టి చంపారు. కొద్దిమంది మగవాళ్ళను స్త్రీలనుకూడా చితకకొట్టారు.

పిల్లలను ఎత్తుకపోవడం జరుగలేదనీ, అసలు శిలా అనుమానించేందుకు అస్కారములేదని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కృష్ణమాచార్యులు చెప్పారు.

పోలీసు సూపరింటెండెంట్ (ప్రజల భయాన్ని పోగొట్టేందుకు రిజర్వుపోలీసులను, కానిస్టేబుల్స్‌ను పూర్తిగ వీధి నియమించారు.

బారతలో బాలల సంక్షేమ కృషికి సమితిసంస్థ సహాయం

9 లక్షల డాలర్లు మంజూరు

న్యూఢిల్లీ, డిసెంబరు 27:

భారతదేశంలో అమలు జరిపే వివిధ పథకాలకు సహాయంగా సమితి శిశు సహాయనిధి పాలకవర్గం 9 లక్షల డాలర్లపైగా మంజూరు చేసింది. గతవారంలో పాలకవర్గ సమావేశం జరిగినపుడు ఈ కేటాయింపులు చేశారు.

వీటిల్లో అంధ బాల బాలికలసహాయ పథకం ఒకటి. ఇది ఆసియాలో ఒక సమితి సంస్థ అమలు జరిపే మొదటి పథకం. (ప్రజారోగ్య సంరక్షణ విషయాలకు గాను 20 ఫెలోషిప్‌లు (ప్రసాదించింది. కలకత్తాలో మైజిన్ అండ్ పబ్లిక్ హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందే విదేశీ విద్యార్థులకు వీటి లభిస్తాయి.

ఇది గాక రెండు (ప్రాంతీయ కేటాయింపుల ననుసరించి 280 లక్షలపౌండ్ల పాలపొడి, 640 లక్షల విటమిన్‌మాత్రలు అవసరమయిన పిల్లలకు తెల్లలకు పంచేనిమిత్తం భారతదేశానికిస్తారు.

భారతదేశంలో అమలుజరిపే ఆహారోత్పత్తి, వైద్య విద్య, కార్యక్రమాలు "యునిసెఫ్"ను (ప్రత్యేకంగా ఆకర్షించినందున ఈ కేటాయింపులు చేశారు. తృతీయ (ప్రణాళికలో ఆహార సంరక్షణకు సిబ్బంది శిక్షణ గురించిన పథకాలు తమకు నచ్చినవని రెసిడెంట్ డైరెక్టరు శ్రీ చార్లెస్-ఎ.ఎగ్గర్ తెలియజేశారు.

డేవిస్ కప్

మళ్లీ ఆస్ట్రేలియా గెలుపు

మెల్బరన్, డిసెంబర్ 27:

ఇక్కడ జరుగుతున్న లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో, ఆస్ట్రేలియా డబుల్స్ మాచ్‌లో ఇటలీని ఓడించి డేవిస్‌కప్ నిలబెట్టుకుంది.

సుకర్ణోచే సలహామండలి ఏర్పాటు

జకార్తా, డిసెంబరు 26:

ఇండోనేషియా అధ్యక్షులు శ్రీ సుకర్ణో పశ్చిమ ఇరియన్ విముక్తి ఉద్యమంలో తనకు సలహా యివ్వడానికిగాను సైనిక వ్యూహరచన ఏమార్చ పథకాలు వేసే కార్యకర్తలతో ఒక మండలిని నియమించారని తెలుస్తోంది.

ఈజిప్టుమంత్రి వివరణ

లండన్, డిసెంబరు 26:

అరబ్ రాజ్యాల సమాఖ్యను అంతమొందించడం ద్వారా యెమెన్‌తో సంబంధం విచ్ఛిన్నం చేసుకోవాలని ఈజిప్టు నిశ్చయించిందని అరబ్ రిపబ్లిక్ మంత్రి అబుల్ కాదర్ హాతీం నేడిక్కడ (ప్రకటించినట్లు కైరో రేడియో తెలిపింది.

హైమావాడియా
సమర్పణం.
బసిరెడ్డి.వాడియాబ్రదర్సు వారి...
సంపూర్ణ రామాయణం
పూర్తి పంచరంగుల తెలుగు చిత్రం
మాటలు పాటలు శ్రీశ్రీ దర్శకత్వం: బాబూభాయిమిస్త్రీ
త్వరలో

ప్రకటన

ఆధునిక పద్ధతులలో యంత్రపు నావలతో సముద్రపుపేట సాగించేనిమిత్తం కాకినాడ ఫిషరీస్ ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్‌లో 1-2-62 తేదీనుండి ఆరు నెలలవరకు శిక్షణపొందుకు యీ దిగువ నుదివారించిన అర్హతలుగల వ్యక్తులు, ధృవపత్రములతో సహా దరఖాస్తులను 15-1-62 తేదీలోగా పంపవలెను.

ధరఖాస్తులన్నియు నిర్ణీతఫారములపై వ్రాసి పంపుకోవలెను. 15 నుండి పైపల పోస్టుబిళ్ళను జతచేసి, స్వంతిఅడ్రసు వ్రాసుకొనిన కవరును, సదరు ఫారమును కోరుచూ వ్రాసిన ఉత్తరము జతపరచి పంపినయెడల ప్రిన్సిపాల్, ఫిషరీస్ ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్, జగన్నాథపురం, కాకినాడ వారు దరఖాస్తు ఫారములను ఉచితముగా పంపెదరు. లేదా యీ క్రింద వివరించబడిన ఫారములో దరఖాస్తు పంపించవలయును.

ఇంటర్వ్యూ కాకినాడలో జరుగును. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు రాను, పొనుఖర్చులువారే భరించుకోవలయును. ఇంటర్వ్యూ అయిన వెంటనే శిక్షణకొరకు ఎన్నుకోబడిన విద్యార్థుల పేర్లు ప్రకటించబడును. వారు శిక్షణనిమిత్తం ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్‌లో చేరుటకు సిద్ధముగా నుండవలయును.

అర్హతలు

1. విద్య: తెలుగు వ్రాయగలిగి, చదువగలిగి యుండవలయును.

2. అనుభవము: సముద్రపు చేపల పేటయందు కనీసము అయిదు సంవత్సరములు అనుభవము కలిగియుండవలెను (తూనియము ధృవపరచుటకై, వారి గ్రామాధికారినుండిగాని, ఫిషరీస్ అధికారి (కనీసం అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు) నుండిగాని సర్టిఫికేటు ఉండవలెను.

3. వయస్సు: 18-35 సంవత్సరముల మధ్య నుండవలయును. ఈవిషయమును ఋజువుచేయుటకు గ్రామాధికారి సర్టిఫికేటుగాని, విద్యాసంస్థ సర్టిఫికేటుగాని పొందవలయును.

4. ఆరోగ్యము: మంచి ఆరోగ్యవంతులై యుండవలయును. ఈవిషయమును ఋజువుచేయుటకు రిజిస్టర్డు డాక్టరు సర్టిఫికేటు అవసరము.

ఈ శిక్షణకాలములో ఒక్కొక్క అభ్యర్థికి నెల 1-కి రు. 50 లు చొ॥ స్టయిఫండు యివ్వబడును. శిక్షణ కాలములో కరువు ఏ విధమైన ప్రమాదములకు ప్రభుత్వమువారు బాధ్యులుకారు.

ఈ శిక్షణకాలము అనంతరము సముద్రపు చేపలపేటనే వృత్తిగా అవలంబించదనని, అవసరమైనపుడు ప్రభుత్వం వారిచే నడుపబడుచున్న యంత్రపు నావలపై ఉద్యోగము చేయుదుమని అభ్యర్థి దృఢపరిచియివ్వవలసిన ఒప్పత్రమును వ్రాసి యివ్వవలయును.

అభ్యర్థులు తమదరఖాస్తులను ప్రిన్సిపాల్, ఫిషరీస్ ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్, జగన్నాథపురం, కాకినాడ వారికి రిజిస్టర్డుపోస్టుద్వారా పంపుకొనవలయును.

ప్రిన్సిపాల్,
ఫిషరీస్ ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్,
కాకినాడ.

ఫిషరీస్ ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్‌లో ప్రవేశించుటకు దరఖాస్తుఫారము—

1. అభ్యర్థి పేరు:
2. తండ్రిపేరు:
3. తండ్రిలేనిచో సంరక్షకుని పేరు:
4. జన్మస్థలము (గ్రామం, తాలూకా, జిల్లా)
5. నివాసము (అడ్రసు)
6. వయస్సు: (గ్రామాధికారి నుండి లేక స్కూలులో సర్టిఫికేటు జతపర్చవలెను)
7. తండ్రి లేక సంరక్షకుని వృత్తి:
8. విద్యార్హతలు: (చదివిన స్కూలు పేరు, స్కూలు సర్టిఫికేటు జతపరచవలయును)
9. సముద్రపుపేటఅనుభవము (ఏరకపు నావలలో, ఏరకమైన వలలు, గాలములతోనో వ్రాయవలయును. ఎన్ని సం॥లు పేటాడినారో వ్రాయవలయును. ఈ విషయములో గ్రామాధికారినుండిగాని, ఫిషరీసు డిపార్టుమెంటువారి ఉద్యోగులనుండిగాని (కనీసము ఫిషరీసు అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు) సర్టిఫికేటుపొంది జతపరచవలెను.
10. ఆరోగ్యము: డాక్టరు వద్దనుండి పొందిన సర్టిఫికేటు శిక్షణకొరకు ఎన్నుకోబడినప్పుడు చూపవలయును.
11. మాతృభాష:

అభ్యర్థి సంతకము.

నాగార్జునసాగర్ డామ్ (ప్రాజెక్టు)

టెండరు నోటీసు నం: 12TS/CC-II/తే 18-12-61

నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, కేంద్రప్రభుత్వము లేక ఏ రాష్ట్రప్రభుత్వమువకైనను చెందిన రిజిస్టరు (ఎ&బి) తరగతి కంట్రాక్టరు వద్దనుండి యీ దిగువ పనులకు సీలుపేయబడిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డామ్ డివిజను నెం. 3, నాగార్జునసాగర్ డామ్, విజయపురి దక్షిణము, మిరియాలగూడెం తాలూకా, నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచేత 31-1-62 వ తేదీన॥ 4 గంటలవరకు కోరబడుచున్నవి. వాటిని ఆ దినం సా॥ 4-15 గంటలకు తెరవబడును. టెండరు షెడ్యూల్లు, మరియు డాకుమెంట్లుకై దిగువ చూపబడిన వాల్ల కాలములో తెలుపబడిన సొమ్ము మొత్తం ప్రతీ సెట్టునకు చెల్లించి అతని ఆఫీసులో పని చేయు గంటలలో 9-1-62 తేదీనుండి 30-1-62 వరకు పొందవచ్చును. పని పూర్తి చేయవలసిన కాలము 6 మాసములు. ఒక్కొక్క పనికి కంట్రాక్టు స్వభావము లంప్‌సమ్.

వరుస నెం.	పని పేరు	డిపాజిట్ చేయవల సిన ఎర్నెస్టు సొమ్ము	టెండరు సెట్టు ఖరీదు
		రు.	రు.నపై.
1.	హిల్ కాలనీవద్ద అకౌంట్స్ ఆఫీసు నకు ఆఫీసుకట్టడములు కట్టుట	1,450	5-10
2.	హిల్ కాలనీవద్ద 12 ఎత్తి టైపు నివాస గృహములు కట్టుట	3,370	10-20

సూపరింటెండింగ్ ఇంజనీర్.

క్రీడారంగం

జాతీయ బాల్ బాడ్మింటన్:

రైల్వేలతో హైదరాబాద్ ఓటమి; 2-0 గేములు

ఆంధ్రపై మద్రాసు గెలుపు: సుబ్బయ్య, భావనారాయణల ప్రతిభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) మద్రాసు, డిసెంబర్ 27:

క్రిందటేడు ఘనవిజయాన్ని సాధించిన హైదరాబాదు జట్టు నేటిఉదయం రైల్వేలచేతిలో ఘోరపరాజయాన్ని పొందింది. రైల్వేజట్టు 2_0 గేములతో 29_16, 29_7 పాయింట్ల తేడాతో గెలుపొందింది. హైదరాబాదువారు మొదటిసారిగా ఓటమి చవిచూశారు.

నేటిఉదయం మద్రాసుజట్టు ఆంధ్రను 2_0 గేములతో 29.24. 29.26 పాయింట్లతో ఓడించింది. ఆంధ్ర బాలురజట్టు మద్రాసు బాలురజట్టును 29.24, 29-11 తో ఓడించింది.

నేటి ఉదయం జరిగిన మద్రాసు - ఆంధ్ర పోటీలో టూర్నమెంటులో ఇంతవరకు కనిపించని ప్రతిభా సామర్థ్యాలు నెల్లడయినాయి. ఇంతచక్కనిపోటీ నేటివరకు జరుగలేదనే చెప్పవచ్చు. ఉభయుల మధ్య నూటిపోటీ జరిగింది. సర్వీసులో బంతి అన్నిసార్లు అటూ ఇటూ తిరగడం ఎక్కడా జరుగలేదు. ఆంధ్ర జట్టులో భావనారాయణ, సూర్యనారాయణ విజృంభించగా మద్రాసు జట్టులో సుబ్బయ్య, మణి విజయవిహారం చేశారు. భావనారాయణ ఇంతవరకు ఏ పోటీలోనూ అంతటి ప్రావీణ్యాన్ని ప్రదర్శించలేదు. అతని చేతిలోపడ్డ ప్రతిబంతిని ఊరికే పోనివ్వక ఏదోవిధంగా అవతలివారిని ముప్పుతిప్పలు పెట్టేటట్లు విపరీతంగా ఆడారు. అతని ధాటికి మద్రాసుజట్టు మొదట్లో బెదరినా, తర్వాత తిట్టుకొని నిలబడగలిగింది. సూర్యనారాయణకూడా గతంలోని పోటీలలోకంటే నేడు ఎంతో చక్కగా ఆడారు. ఒక్కొక్కసారి ఆయన వాలుగా వేసిన బంతి మద్రాసు ఫ్రంటు ఆటగాళ్ళను సేలమీద పడుకు నేట్లు చేసింది.

మొదటి గేములో మద్రాసువారు సర్వీసు ప్రారంభించి స్కోరు 12-6 వరకు తీసుకవచ్చారు. ఆంధ్ర పుంజుకొని 12-12 వరకు లాగ్గొట్టారు. ఇక అక్కడి నుంచి వేగంగా కదలలేక పోయారు. మద్రాసువారు విజృంభించి స్కోరు 26-19 చేశారు. అక్కడి 'సైడ్ ఓవర్' అయింది. ఆంధ్రసర్వీసు తీసుకుని మరి 5 పాయింట్లు మాత్రం సాధించి సర్వీసు వదులుకొన్నారు. మద్రాసు మరొక 8 పాయింట్లు సంపాదించి మొదటిగేము గెలుచుకొన్నది. రెండవగేములో మొదట్లోకన్నా ఆంధ్ర ధైర్యంగా నిలబడగలిగింది. స్కోరు 18-10 లో వుండగా, మద్రాసు సర్వీసు తీసుకొని 11 పాయింట్లు ఏకధాటిగా సంపాదించారు. ప్రతి బంతీ సుబ్బయ్య చేతిలోపడి, ఆంధ్ర జట్టును ఊపిరి సలపకుండా చేసింది. ఆంధ్ర కూడా జంకకుండా వారిసర్వీసును త్వరితత్వరగా పడగొట్టి, స్కోరు 24-24 చేశారు. మద్రాసు స్కోరు 26 పాయింట్లవరకు రానిచ్చి మళ్ళీ సర్వీసును ప్రారంభించారు. స్కోరు 26-26 అయ్యాక సర్వీసు మద్రాసుకు వెళ్ళింది. మరో 3 పాయింట్లు కలిపి విజయంపొందారు.

మైసూరుపై ఆంధ్ర విజయం

నిన్న సాయంకాలం జరిగినపోటీలో మైసూరు జట్టుపై ఆంధ్ర 2-1 గేములతో 29-16, 14-29, 29-28 పాయింట్లతో గెలుపొందింది. మొదటి గేము కంటె రెండవగేము, దానికంటె మూడవ గేము మంచి రసపట్టులో సాగాయి. మైసూరుజట్టులో సునిశితమయిన ప్రజ్ఞ నేర్పుగలవారున్నారు. ముఖ్యంగా సెంటర్, ఫ్రంటు ఆటగాళ్ళు చాలా బిసువుగా ఆడారు. ఆంధ్రజట్టు మొదటి గేమును ఎంతో సులభంగా గెలిచారో (29-16) అదేవిధంగా మైసూరు జట్టు రెండవ గేమును చాలా తేలికగా (29-14) గెలిచారు. ఇక మూడవ గేము 'డైవార్ధనం పస్సు సర్వీసు' వలె నడిచింది. విజయలక్ష్మి ఎవరిని పరిస్తుందో చివరవరకు చెప్పడం కష్టమయింది. అయితే ఆ గేము మొదటిభాగం 26-15 వరకు బాగానే నడిచింది. ఆ తరువాత ఆంధ్రకు ఒక్క పాయింటుకూడా యివ్వకుండా మైసూరు 28 పాయింట్లు సంపాదించారు. అయితే మైసూరు సర్వీసును ఆ స్కోరులో పడగొట్టి ఆంధ్రపోటీని గెలుచుకొన్నది.

ఆంధ్రజట్టులో భావనారాయణ, సూర్యనారాయణ, అప్పారావులు చక్కని ఆటను ప్రదర్శించారు. అయితే మనవారిలో వున్న దౌర్బల్యమేమంటే, అవతలివారి కెక్కిని కనిపెట్టి ఆడుకపోవడం ప్రతిపోటీలోనూ ఈలోపం కావస్తున్నది. కొంగా అవతలి పక్షం లో భాగా ఆడేవారికే బంతిని అందివ్వడం కూడా మనవారిలోవున్న మరొకలోపం మనవారు విసిరిన బంతులన్నీ మైసూరులోని సెంటర్, ఫ్రంటు ఆటగాళ్ళచేతులలోనే పడ్డాయి. వారు దానికి తిరిగిట్లుగా సమాధానం చెప్పారు. నేటి ఉదయం మద్రాసులో జరిగిన పోటీలో కూడా మనవారు కొట్టిన బంతులు సుబ్బయ్య, మణిలకే వెళ్ళాయి. వారు ఈ అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకొన్నారు. అంతేగాక ఆంధ్ర జట్టులో ప్రంటు ఆటగాళ్ళకే బంతులు కొట్టారు. ఈ విధంగా అవతలిపక్షం వారు ఆంధ్రజట్టులోని బలహీనతను కనిపెట్టి పాయింటు సంపాదించారు. మొత్తంమీద అవతలిపక్షం వారు వేసిన 'సవాళ్ళ'కు మనవారు కొన్ని సమయాలలో చెప్పిన సమాధానాలు ఎంతో ప్రశంసనీయంగా వున్నవి. ముఖ్యంగా భావనారాయణ కొన్ని తిరుగులేని బంతులు కొట్టారు.

నేటి ఉదయం ఆంధ్ర-మద్రాసు బాలుర పోటీలో ఆంధ్రజట్టు 2-0 గేములతో 29-24, 29-11 పాయింట్ల తేడాతో విజయాన్ని సాధించింది. ఇంతవరకు మన బాలురజట్టు ఓటమి అనేది లేకుండా ముందడుగు వేస్తున్నారు. పాయింట్లలోకూడా అందరికన్నా వీరిదే ముందంజగా వున్నది. నిరుటి ఘనవిజయాన్ని నిలబెట్టుకుంటారని దృఢంగా విశ్వాసించవచ్చు.

నేటి ఉదయం జరిగిన పోటీల వివరాలు: రైల్వేలజట్టు-ఢిల్లీజట్టు (29 6, 29-12) కేరళ-ప. బెంగాల్ (29 8, 29-19) మైసూరు-బొంబాయి (29 16, 29 19) మద్రాసు-ఆంధ్ర (29_24, 29-26) ఆంధ్ర-మద్రాసు (బాలురు) (29_24, 29-11), రైల్వేలు-హైదరాబాదు (29-16, 29-7)

నిన్న సాయంకాలం జరిగిన పోటీల వివరాలు: హైదరాబాదు-రాజస్థాన్ (29_10, 29_9), మద్రాసు-బొంబాయి (29-17, 29_15), పుదుచ్చేరి-ఢిల్లీ (29-18, 29-11), బీహార్-మహారాష్ట్ర (29_10, 29_24) ఆంధ్ర-మైసూరు (29 16, 14-29, 29_28) మద్రాసు-హైదరాబాదు (15-29, 29-16, 29-21)

నేటి ఉదయంవరకు వివిధజట్ల బలాబలాలు ఈవిధంగా నున్నవి (మొదట పేర్కొన్నవి మొత్తం ఆటల సంఖ్యగాను, తరువాతది గెలుపొందిన పోటీల సంఖ్యగాను గుర్తించాలి): రైల్వేలు 7-7 మద్రాసు 7-7, హైదరాబాదు 7_6, కేరళ 7_5, ఆంధ్ర 7_4.

బాలురు: ఆంధ్ర 8-8, మద్రాసు 2-1, మైసూరు 2-1.

తిరిగి బొంబాయి విజయం

రైల్వేలకు జయలక్ష్మి కిప్

బొంబాయి, డిశెంబరు 26: ఇక్కడ జరుగుతున్న జాతీయ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేటిరాత్రి బొంబాయి జట్టు 5-1 తేడాతో రైల్వే జట్టును ఓడించి బర్నా-బెల్లా నకిప్‌ను గెలుచుకొన్నారు. స్త్రీల పోటీలలో రైల్వేల జట్టు 5-2 తేడాతో బొంబాయి జట్టును ఓడించి జయలక్ష్మి కిప్‌ను పొందింది. జూనియర్స్ పోటీలలో బొంబాయి 3.0 తేడాతో బెంగాల్‌పై గెలుపొంది రామానుజం ట్రోఫీని పొందింది.

పురుషుల పోటీలో గెలుపొందండ బొంబాయికిది తొమ్మిదవసారి.

వేదాంత గోష్ఠి

మద్రాసు, డిసెంబరు 27: అన్నామలైపురం గ్రీన్ వేస్ రోడ్డులోని చాబలి గార్డెన్స్‌లో డిసెంబరు 28 మొదలు 30 వరకు శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రిగారు సాయంత్రం 5-30 గంటలకు వేదాంతగోష్ఠి జరుపుతారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

శుక్రవారం, డిసెంబరు 29:

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ అండాళ్ తిరుప్పావై 6-55 భక్తిరంజని 6-55 కార్యక్రమ వివరణ 7-15 గాంధీమార్గం 7-30 శ్రీ. అనంతరామరావు: వయొలిన్ 8-15 హిం॥ వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగతోడి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే) 1-00 శ్రీ సంసార్ (హిందీ) 1-30 డి. వి. పలూస్కర్: ఖయాల్ 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-15 ఉర్దూలో కార్యక్రమం 7-15 గాంధీ పర్వ్ (ఉర్దూ) 7-30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీనుండి రిలే 10-00 బి వలె 11-00 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 8-00 ఎ వలె.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 1-00 రేడియో సంగీత గోష్ఠి 1-30 ఎ వలె 2-00 శ్రీ. అనంతరామరావు: వయొలిన్ 2-30 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం: గ్రామలక్ష్మి స్త్రీలకు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9-15 నృత్య సంగీతం (విజయవాడనుండి రిలే) 9-30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-56 ప్రసార తరంగిణి 7-15 గాంధీమార్గము 7-30 హైదరాబాద్ వలె 8-15 హిం॥ వార్తలు.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 చల్లపల్లి కృష్ణమూర్తి 1-30 యుగళగీతావళి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-17 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 8-15 నృత్యసంగీతం 9-30 ఢిల్లీ నుండి రిలే) 10-00 సంగీతోత్సవము (మద్రాసునుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళ గానం 6-50 తుది ప్పాడలీ గళి 7-00 వాద్య గోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 శ్రీ. వా. 7-30 రేడియో కెయిదిమలర్ 7-40 మద్రాస్ బి వలె 8-00 మధుర గీతం

మ॥ 1-0 హిందూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1 40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 శ్రీ. వా. 2-10 వాతావరణ సూచన

సా॥ 5-30 వీణ నిలయ విద్వాంసుడు 5-45 గాంధీ చర్చ (తమిళం) 6-00 భజన్ 6-05 ప్రాంతీయ కెయిదిమలర్ 1-15 గ్రామస్థులకు (తమిళం) 7-15 శ్రీ. వా. 7-30 సంగీతోత్సవం 9-00 వాద్యగోష్ఠి 9-15 కదంబం 9-30 సంగీతోత్సవం 11-00 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.3, 49.30 మీటర్లు)

ఉ॥ 6-45 మద్రాసు ఎ వలె 7-15 సంగీతమంజరి 7-30 నాదస్వరం (తిరుచ్చి నుండి రిలే).

(211.3, 41.32 మీటర్లు)

మ॥ 12 కార్మిక కార్యక్రమం 1 మాదర్ నిగష్పి (స్త్రీలకు) 1-40 గాత్రసంగీతం 2 మధురగీతం.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6-15 కార్యక్రమ వివరణ 6-20 సంగీతోత్సవం 7-15 సంగీతమాల 7-30 ఎ వలె 9-15 (ఆంగ్ల ప్రసంగం) 9-30 ఢిల్లీ నుండి రిలే 10 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మీ రెబాదులు

హైదరాబాద్

హైదరాబాద్, డిశంబర్ 27: శ్రీ కొట్టూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1.	సన్నబియ్యం	67/84
2.	దొడ్డుబియ్యం	48/51
3.	అక్కులుబియ్యం	48/52
4.	సంబరు బియ్యం	50/55
5.	గొట్టిబియ్యం	
6.	నెం. 24 బియ్యం	68/70
7.	ఎస్. కె. బియ్యం	67/68
8.	కనుమ బియ్యం	61/62
9.	కె. 12 బియ్యం	66/67
10.	బిల్లి భోగాలబియ్యం	62/63
11.	తెల్ల జొన్నల	36/41
12.	దాసి జొన్నలు	30/36.50
13.	పచ్చ జొన్నలు	32.00/34
14.	పసుపు	118/130
15.	కందులు	40.00/44.00
16.	ఎర్ర కందులు	36/37.73
17.	పెసలు	42/44.50
18.	మినుములు	58/65.00
19.	అలసలు	
20.	శనగలు	50/52.50
21.	ఉలవలు	25.50/26.00
22.	బెల్లము	25/34
23.	మిర్చి	55/128
24.	చింతపండు	60/120
25.	ఉల్లిగడ్డ	8/15.19
26.	గోధుమలు	60/65
27.	ఎర్ర గోధుమల	
28.	నుక్క గోధుమలు	60/61.50
29.	కుసుమలు	49/54
30	నువ్వుల	120/135
31	ఇలాతి పలుకు: చిన్నవి	78.25/78.50
32.	ఇలాతి పప్పు: పెద్దది	96/99
33.	జీలకర్రలు	64.00/66
34.	వత్తి గింజలు	31/35.50
35.	నూనె	18.00
36.	పెద్ద కందిపప్పు	60/64
37.	చిన్న కందిపప్పు	51/53
38.	పెసరపప్పు	84/86
39.	శనగ పప్పు	60/61
40.	సీమ శనగ పప్పు	55/62
41.	మినపప్పు	58/59
42.	లంక పప్పు	42/43
43.	ధనియాలు	55/58
44.	ఇలాతికాయ	68/70

ఒంగోలు మార్కెట్

హైదరాబాద్, డిశంబర్ 27: నుమ్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్దియాంబజార్, హైదరాబాదు, పోస్ట్ నంబరు 4890.

1.	బంగారం	120.75
2.	అశోక చీపుర	121.00
3.	నవరత్న	96.00
4.	వెండి (1 కిలోగ్రాం ధర)	209.00
5.	వెండి (10 గ్రాముల ధర)	2.12

మద్రాసు

మద్రాసు, డిసెంబర్ 27:

నవరత్న (8 గ్రాములు)	రు.	99.00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు.	123.25
మూసా బంగారం (10 గ్రాములు)	రు.	121.00
వెండి దిమ్మెలు రెడి (1 కిలోగ్రాం)	రు.	215.00
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు.	2.20

వేరుశనగ నూనె (100 కిలోగ్రాం)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3 యస్. యం. ఎ. రెడి	రు.	181.20

ఆముదం 226.80 కిలోగ్రాం:

తిరుపతూరు	రు.	365.00

వేరుశనగపప్పు 80 కిలోగ్రాం:

వేరుశనగకాయలు: (కొత్తవంట (16.5 కిలోగ్రాం)		70.00
క్విలన్ యం. యస్.	రు.	41-25
ఆలోవ్	రు.	40-25
రాజా	రు.	40-25

చక్కెర

పారి 100 కి. గ్రాముల బస్తా	రు.	109-50

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్కు, డిశంబరు 26: మార్చి వాయిదా ధరలు ఈనెల ఇలా వున్నవి

ప్రారంభం ధర	34.22
ముగింపు ధర	34.15

విశాఖజిల్లాలో సహకార సేద్యం

పథకం పరిశీలనలో ఉన్నట్లు కలెక్టర్ వెల్లడి

(స్వకీయ విలేఖరి)

విజయనగరం, డిసెంబరు 20: భీముని పట్నం తాలూకాలోని ఒక బ్లాకులో లభ్యమయ్యే 300 ఎకరాల భూమిలో సహకార సేద్యానికి రూపొందించిన ఒక పథకం పరిశీలనలో వుందని జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం నేడిక్కడ వెల్లడించారు.

భూమిలేని హరిజనులకు, తితిదేవెనుకబడిన తరగతులవారికి భూములిస్తూ పట్టాలను పంచిపెట్టడానికి ఏర్పాటు చేసిన పథకాలలో కలెక్టరు పెనిమయాన్ని వెల్లడించారు. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపారని, కేంద్రం ఆమోదించగానే అమలుజరగుతుందని కలెక్టరు చెప్పారు. సమావేశానికి సుమారు వెయ్యిమంది గ్రామీణులు స్త్రీలు హాజరయ్యారు.

ఇప్పుడు బంజరుభూములు యివ్వబడిన పట్టాదారులకు స్వాధీనమైన సహాయంతో చేయవలసిందిగా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం అధికారులకు విజ్ఞప్తి చేశారు.

విజయనగరం తాలూకాలో 3143 ఎకరాల బంజరుభూములకు, శృంగవరపుకోట తాలూకాలో 2408 ఎకరాల భూములకు, చోడవరం తాలూకాలో 2214 ఎకరాల భూములకు, బూదుసల తాలూకాలో 764 ఎకరాల భూములకు పట్టాలను భూమిలేని పేదలకు యింతవరకు యిచ్చినట్లు సబ్-కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం తమ నివేదికలో వెల్లడించారు.

కొండపల్లి వీరవెంకయ్య షష్టిపూర్తి

రాజమండ్రి, డిసెంబరు 11: స్థానిక ప్రముఖ వ్యాపారి, సుప్రసిద్ధ పుస్తక ప్రచురణకర్త అయిన శ్రీ కొండపల్లి వీరవెంకయ్యగారి షష్టిపూర్తి ఉత్సవములు, వారి స్వస్థలంలో ఈ నెల 8, 9, 10 తేదీలలో, వారి కుమారులు సర్వశ్రీ సత్యనారాయణ, సుబ్బారావు, భాస్కరరావుగార్లచే మహదానందముగా జరుపబడినవి.

మొదటిరెండురోజులు వేదోక్తంగా జరుగవలసిన క్రతువులు మొదలైన కార్యక్రమములు నిర్వహించబడినవి. ఆఖరురోజు వేదపంత ప్రకాండులుడి శ్రీవిశ్వేశ్వరాథసువపాఠీ, ఆంధ్రపురాణకర్త శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగార్ల ఆశీర్వచనములతో పండితసత్కారసభ జరిగింది. తమ సిబ్బందిసుమారు 50 మందికి 15 రోజుల జీతమును ఈ సంతోష సమయంలో బోనసుగా పంచిపెట్టారు. స్థానిక మాస్టర్ ప్రింటర్సు, అసోసియేషన్, దక్షిణప్రచురణకర్తల సంఘం, తిరిగి సంఘాల తరపున సర్వశ్రీ పోతా ప్రకడ సూర్యనారాయణ, అడ్డపల్లి నాగేశ్వరరావు, కనకం అప్పలస్వామిగార్లు అభినందన పత్రికలు చదివి శ్రీ వీరవెంకయ్య సభినందించారు. శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గాన కచ్చేరి జరిపారు. (స్వ. వి.)

ఈజిప్టులో విదేశీయుల భూములు

సర్వే ప్రారంభం

కైరో, డిసెంబరు 26: ఈజిప్టులో విదేశీయుల సొంతమైన భూములంతా జాతీయం చేస్తామని అధ్యక్షుడు నాసర్ శనివారంనాడు ప్రకటన పురస్కరించుకుని అక్కడి అధికారులు విదేశీ ఆస్తులలోని భూముల సర్వేను త్వరితంగా చేస్తున్నారని నమ్మకంగా తెలుస్తోంది.

ఇందు మిందు 145 వేల ఎకరాల భూమి, సుమారు 2,614 మంది విదేశీయుల సొంతంగా యీజిప్టులో వున్నదట. వీరిలో అధికంగా గ్రీసులు, ఇటాలియనులు; టర్కీవారూ వున్నారని తెలుస్తోంది. ఈ భూమిని ఈజిప్టు రైతులకు పంచేస్తారట.

మైల్డుకు మైల్డుగా గొట్టములు

ఇండియన్ స్టాండర్డు స్పెసిఫికేషనునకు 1/4" నుండి 6" రంధ్రములుగొటములువిల్లప్పుడు స్టాకులోవుండును

ఉక్కు గొట్టములు మరియు ఫిట్టింగులకు

అల్కాథీన్ పైపులు మరియు అల్కాప్లాన్ ఫిట్టింగులకు స్టాకిస్టులు

ది మద్రాసు సర్కిల్ పైప్ డీలర్స్ అసోసియేషన్ లిమిటెడ్

నెం. 6, అర్మీనియన్ వీధి,

పోస్టు బాక్సు నెంబరు: 1748 మద్రాసు-1.

తంతి: 'GALVANIZE' ఫోన్: 23901 (3 లైనులు)

బ్రాంచీలు:

* దండూ బిల్డింగ్సు, నెం. 1, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు (దక్కన్).
* నెం. 4/6, బజార్ రోడ్డు, మట్టన్చేరి, కొచ్చిన్.
* టి. ఎస్. నెం. 10-764, బందర్ రోడ్, మంగళూరు.
* 'గోగినేని బిల్డింగ్స్', రంగయ్య అప్పారావు వీధి, విజయవాడ - 1.
* 4/2, చెస్ కోర్సు రోడ్, కోయంబత్తూరు-1.
* సాకత్ బిల్డింగ్సు, సిల్వర్ జూబిలీ వార్డు రోడ్, బెంగుళూరు - 2.

బేస్తవారపుపేట పంచాయితి సమితి

టెండరు నోటీసు నెం. 2/61. 19-12-61

బేస్తవారపుపేట పంచాయితి సమితికై అదనంగా భవంతుకట్టుటకున్ను, అర్తవీడులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రమునకు భవంతు కట్టుటకున్ను బేస్తవారపుపేట పంచాయితీసమితి బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు గారిచే రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి 5-1-62 తేది సా॥ 4 గం. వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే టెండర్లు అదే రోజున సా॥ 4-15 గంటలకు తెరవబడును.

ఆఫీసు పనిచేయుకాలములో ఉద్దేశింపబడిన పైకముకట్టి పంచాయితీ సమితి ఆఫీసునుండి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

పని పేరు	ఎర్నెస్టు డిపాజిట్	ధరావతు సొమ్ము	డాక్యుమెంటు ఖరీదు
	రు.	రు.	రు.
1. బేస్తవారపుపేట పంచాయితీ సమితి ఆఫీసునకై అదనంగా భవంతినిర్మాణము	31,500	788	5-10

గోవా పరిస్థితి చక్కబడగానే సైనికుల ఉపసంహారం

సైనిక గవర్నర్ కాండెత్ వెలడి: పోర్చుగల్ అస్తులకు కృష్ణమీనన్ హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 26:

గోవాలో సాధారణపరిస్థితులు తిరిగి ఏర్పడి, పరిపాలనా వ్యవస్థను పునర్నిర్మించినవెంటనే భారతదళాలు ఉపసంహరణ జరుగుతుందని గోవా సైనిక గవర్నర్ మేజర్ జనరల్ కె. పి. కాండెత్ నేడు వెల్లడించారు.

క్రిస్మస్ పండుగ సందర్భంగా సేవల్ క్లబ్‌లో గోవా పౌరులుద్దేశించిన విందులో తిమ గౌరవార్థం ప్రతిపాదితమైన టోస్టుకు సమాధానం ఇస్తూ శ్రీ కాండెత్ 'నేటి పరిస్థితి రహస్యాలు, పంతెపులు, విమానాశ్రయం మున్నగు ప్రధాన ప్రజోపయోగ నిర్మాణాలను పోర్చుగీసువారు నాశనగొట్టారు. వాటిని బాగు చేయట మీ ప్రభుత్వపు ప్రధాన కర్తవ్యం' అని అన్నారు.

నేటివిందుకు అనేక గోవన్ పౌరులు భారత ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరైనారు.

గోవా కార్యక్రమాల సందర్భంగా భారత పౌరులకు సహకరుపడిన గోవన్లను అభినందించి నవభారత నిర్మాణంలో గోవన్లు సహకరించగలరనే ఆశాభావాన్ని వెల్లడించారు.

పోర్చుగీసువారి ఆస్తులకు మీనన్ హామీ

కలకత్తా, డిసెంబరు 26: భారతంలోని మాజీ పోర్చుగీసు ప్రాంతాలలో కానీ, లేక భారతదేశంలో గాని పోర్చుగీసువారికి న్యాయబద్ధమైన ఆస్తిపాస్తులు ఉంటే భారత రాజ్యాంగాన్ని అనుసరించి వాటికి రక్షణ లభించగలదని మిత్రదేశాలకు భరోసా ఇవ్వటం ముఖ్య ప్రధాన కారణమని శ్రీ మీనన్ అన్నారు.

గోవాలోని భారతీయులు మనపేదలను ఆయుధాలతో కాక ఆనందోత్సాహాలతో ఎదుర్కొన్నారని శ్రీ మీనన్ వివరించారు.

గోవా సాంస్కృతిక ప్రత్యేకతకు రక్షణ కల్పిస్తామని రక్షణమంత్రి హామీ ఇచ్చారు.

'భారతదేశం లిఖితపూర్వక బలప్రయోగానికి పూనుకుంది. మార్గాంతరం లభించలేదు. ఈ సమయాన్ని మనం ఎన్నుకోలేదు. ఈ సమయాన్ని ఎన్నుకున్నది పోర్చుగీసు బలవంతులే. మన నౌకాపై కాల్పులు జరుపమనీ, మన జాలరులను కాల్చమనీ, మన పరిపాలనలను ఆక్రమించమనీ మనం వారిని కోరలేదు,' అని ఆయన అన్నారు.

భారతదౌత్యపై పాశ్చాత్యుల విమర్శను ప్రస్తావించి 'విధానాలను రూపొందించ బలసిందే మనం కానీ మరొక దేశం కాదు. మన ప్రాంతాన్ని మరొక దేశమూ ఆక్రమించుకోవటానికి వీలు లేదని స్పష్టం చేయాలి' అని శ్రీ మీనన్ అన్నారు.

'మనల్ని పోరులోకి దిగకలాగాలని అనేకులు కోరుతున్నారు. కానీ మనల్ని వారు రెచ్చగొట్టలేరు.'

'ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా నిర్ణయించాలో మనకు తెలుసు. ఈ సమయంలో ఎంతో ప్రజ్ఞతతో అప్రమత్తతతో వ్యవహరించాలి. మన భూభాగంలో 42 వేల చదరపు మైళ్లు పాక్ ఆక్రమణలోనూ, 12 వేల చదరపు మైళ్లు చైనా ఆక్రమణలోనూ ఉంది. వీటి విషయంలో ఎప్పుడు ఏ విధంగా వ్యవహరించాలో నిర్ణయించాల్సింది ప్రభుత్వం. విధానాలను వారాపత్రికలు కానీ, బహిరంగసభలు కానీ నిర్ణయించజాలవు. వాని నిర్ణయ బాధ్యతను ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వానికి వదిలివేయాలి' అని శ్రీ మీనన్ అన్నారు.

గోవాలోనూ గోవా వెలుపలా ఉన్న గోవన్ల పోరాటంవల్లనే గోవా విముక్తి పొందిన శ్రీ మీనన్ పేర్కొన్నారు.

సరిహద్దుపిట్టుడి సడలింపు

కొయంబత్తూరు, డిసెం 26: గోవా పై జైత్రయాత్ర అనంతరం మజాలీపట్టణం చేసిన సరిహద్దులపై నేడు గస్తీ పోలకలు తిరిగి అనుమతి ఇచ్చారు. ఒక వారం రోజులుగా ఇక్కడ వేచిఉన్న గోవన్లు నేడు గోవాకు బయలు దేరారు.

గోవా, దియ్యూ, దామన్‌ల పర్యవేక్షణ బాధ్యతను కృష్ణ మేనన్‌కు అప్పగించారు. ఇక్కడ కాంగ్రెస్ సంఘం నేడు 'గోవా సంఘం' అనే పేరుతో ఒక సంఘాన్ని నిర్మించింది.

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

నేటి విరాళాలు

మద్రాసు, డిసెంబరు 27: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి పునరుద్ధరణనిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి వచ్చిన విరాళాలు:

వై. బాల వెంకయ్య, మూర్ల	16-00
తోట్రగడ వెంకట్రాయుడు కాకినాడ	10-00
పెద్దిరెడ్డి గారి రామచంద్రారెడ్డి సందికోట్కూరు	10-00
పెద్దిరెడ్డి పల్లి:-	
అనసుమల్లి నలమయ్య	5-00
సాల్లటి విలుగొండయ్య	
జనరల్ మర్చంట్	3-00
పేమూరి కొండయ్య	3-00
అడుసుమల్లి శేరయ్యగారి లక్ష్మయ్య	2-00
అడుసుమల్లి బలరామయ్య	2-00
సూరపరాజు గురుస్వామి	1-00
ఎస్. ఆదినారాయణంపు రాబర్ట్‌సన్‌పేట	5-00
ఎ. రఘురామిరెడ్డి గంచిమెనిపల్లి	5-00
బి. ఎస్. భాగ్యలక్ష్మి చేపూరపల్లి	2-85
గండికోట రామలక్ష్మి అనకాపల్లి	2-00
తిణుకు మల్లికార్జునరావు, సోజిని, మచిలీపట్నం	2-00
కుండా తిరుమల దాసప్ప, ధనలక్ష్మి పిక్చర్ పాలెస్ (ప్రొప్రైటర్ జమ్మల మడుగు	5-00
శ్రీ పి. వి. ఆర్. శర్మ (హైదరాబాద్) ద్వారా వసూలు:	
బి. రాములు, కరీంనగర్	10-00
ఎం. సత్యనారాయణరెడ్డి కర్నూలు	5-00
ఎం. కేశన్న	1-00
శ్రీ టి. రామదాసు, అసిస్టెంట్ కమిషనర్ హెచ్. ఆర్. సి. ఇ. డిపార్టుమెంట్ (విజయనగరం) వారి ద్వారా వసూలు:-	
వి. సూర్యనారాయణమూర్తి వర్చంట్, విజయనగరం	10-00
జి. సి. పి. చలం, అంధ్రపత్రికి ఏజెంట్, విజయనగరం	10-00
ప్రో. జి. చలం ఎస్. కె. పి. హైస్కూలు ఉపాధ్యాయ సంఘం వారిచే సమర్పించబడిన విరాళాలు వివరం:	
పి. సత్యనారాయణ	రు 2;
వి. [illegible]	రు 2;
వి. కె. [illegible]	రు 2;
సామాన్య పధితండ్రి	రు 1-60;
ఎం. ఎస్. సుబ్బరాయుల,	రు.
